@netifocusnews @focustv

https://epaper.netifocusnews.com
www.netifocusnews.com

TS-18-0006625

FOCUS TELUGU TV

అనునిత్యం - ప్రజాపక్షం

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

COMPLIMENTARY COPY

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: ఎం. తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | గురువారం, 01 ఫిబ్రవరి 2024 | పేజీలు - 4

## నేడు ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణం

### స్పీకర్ ఛాంబర్‌లో ప్రమాణ కార్యక్రమం



2

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్,జనవరి31: బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గురువారం మధ్యాహ్నం 12 గంటలకు శాసనసభకు చేరుకోనున్నారు. ప్రతిపక్ష నేత ఛాంబర్‌లో కేసీఆర్ పూజలు చేయనున్నారు. అనంతరం సభాపతి గడ్డం ప్రసాద్ సమక్షంలో కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రమాణం చేయనున్నారు.

## నగర సీపీ సంచలన నిర్ణయం

### పంజాగుట్ట స్టేషన్ సిబ్బంది మొత్తం బదిలీ




2

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్,జనవరి31: హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌ను ప్రక్షాళన చేస్తూ సీపీ ఆదేశాలు జారీ చేశారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్ సిబ్బంది మొత్తాన్ని మార్చేస్తూ సీపీ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ నుంచి హోంగార్డు వరకు మొత్తం 85 మంది సిబ్బందిని హైదరాబాద్ సీపీ బదిలీ చేశారు.

## రక్షణ, అంతరిక్ష రంగంలో కొత్త ఆవిష్కరణలు

### దిగ్విజయంగా ఆదిత్య ఎల్-1 మిషన్‌ను ప్రయోగం



నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ,జనవరి31: ఆదిత్య ఎల్-1 మిషన్‌ను భారత్ దిగ్విజయంగా ప్రయోగించిందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. భూమి నుంచి 15 లక్షల కిలో మీటర్ల దూరంలో ఉన్న కక్షలోకి ఆదిత్య ఎల్-1 ప్రవేశించిందని ప్రశంసించారు. చంద్రుడి దక్షిణధ్రువంపై దిగిన తొలి దేశంగా భారత్ రికార్డు సృష్టించిందన్నారు. దేశంలో 5జీ నెట్ వర్క్ వేగంగా విస్తరిస్తోందన్నారు. జి20 సమావేశంలో భారత్ విజయవంతంగా నిర్వహించిందని కొనియాడారు. కొత్త పార్లమెంటు భవనంలో తొలిసారి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించారు. కొత్త పార్లమెంటులో

మిగతా2లో





- గడిచిన పదేళ్లలో ఎన్నో మైలురాళ్లు చేరుకున్నాం
- ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా మన బలాలు
- సంక్షేమాన్ని, అభివృద్ధిని సమపాళ్లలో స్వీకరించాం
- నారీశక్తి వందన్ అధినియం బిల్లును ఆమోదించాం
- తొలిసారి నమో భారత్ రైలును ఆవిష్కరించాం
- ఆసియా క్రీడల్లో అద్భుత ఫలితాలు సాధించిన క్రీడాకారులు
- తెలంగాణలో గిరిజన వర్సిటీ ఏర్పాటు చేశాం
- 5జి నెట్‌వర్క్‌ను వేగంగా విస్తరిస్తున్నాం
- ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి ముర్ము

# వికసిత భారతావనిని నిర్మించే లక్ష్యం

2లో

వికసిత భారతావనిని నిర్మించే పనిలో గడిచిన పదేళ్లలో ఎన్నో మైలు రాళ్లు చేరుకున్నామని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా మన బలాలుగా మారాయని అన్నారు. తమ ప్రభుత్వం సంక్షేమాన్ని, అభివృద్ధిని సమపాళ్లలో చూస్తుందని.. దేశాభివృద్ధి కోసం కట్టుబడి ఉందని ఆమె అన్నారు. నూతన పార్లమెంటు భవనంలో తనది తొలి ప్రసంగమని చెప్పారు. భారత సంస్కృతి సభ్యత ఎంతో చైతన్యవంతమైనదని గుర్తు చేశారు. పార్లమెంటు సమావేశాల ప్రారంభం సందర్భంగా ఆమె ఉభయసభలను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు. - నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ



# వేములవాడ చెరువు సుందరీకరణకు.. ప్రత్యేకనిధులు

### సీఎం రేవంత్ రెడ్డి

### వేములవాడ ఆలయ అభివృద్ధిపై సీఎం సమీక్ష

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్:** వేములవాడ టెంపుల్‌కు హెచ్ఎండీఏ నుంచి రావాల్సిన రూ.20 కోట్ల నిధులు వెంటనే విడుదల చేయాలని హెచ్ఎండీఏ అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అలాగే వేములవాడ లో బ్రిడ్జి నిర్మానానికి 30 కోట్ల నిధులు మంజూరు చేయాలని సీఎస్‌ను సీఎం ఆదేశించారు. వేములవాడ చెరువు సుందరీకరణకు ప్రత్యేక నిధులు ఇస్తామని హామీనిచ్చారు. త్వరలో మరో సమావేశం నిర్వహిస్తామన్న ఆయన తెలిపారు. కాగా, వేములవాడ టెంపుల్ డెవలప్ మెంట్ అథారిటీతో డా.బీఆర్ అంబేద్కర్ నూతన సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సంబంధిత అధికారులు హాజరయ్యారు.

**టాఫిక్ నియంత్రణకు హెూంగార్డులను వినియోగించుకోవాలి**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణను పోలీస్ విభాగం అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలి. ట్రాఫిక్ సిబ్బంది కొరతను అధిగమించేందుకు వెంటనే తగినంత మంది హెూంగార్డుల నియామకాలు

మిగతా2లో

## స్ట్రీట్‌ఫుడ్ వ్యాపారి కుమారికి సీఎం అండ

- ఆమె వ్యాపారానికి అడ్డంకులు వద్దని ఆదేశం
- అక్కడే వ్యాపారం నిర్వహించుకునేలా సూచన
- ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని : సీఎం




వివరాలు 2లో

## కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాకనే పూర్తిస్థాయి బడ్జెట్

- పాతపద్ధతినే తామూ కొనసాగిస్తున్నాం
- అభివృద్ధి చెందుతున్న దేశానికి అనుగుణంగా బడ్జెట్
- మీడియా సమావేశంలో వెల్లడించిన ప్రధాని మోదీ

2



నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ,జనవరి31: కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పూర్తి స్థాయి బ్జడెట్ ను ప్రవేశపెడతామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతుండటం, ఇది ఎన్నికల సంవత్సరం కావడంతో ఈసారి మధ్యంతర బడ్జెట్ సమర్పణ ఉంటుంది. ఎన్నికల్లో గెలుపొంది అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్ ను సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది.

## నేడు ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణం

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్,జనవరి31:** బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గురువారం మధ్యాహ్నం 12 గంటలకు శాసనసభకు చేరుకోనున్నారు. ప్రతిపక్ష నేత ఛాంబర్‌లో కేసీఆర్ పూజలు చేయనున్నారు. అనంతరం సభాపతి గడ్డం ప్రసాద్ సమక్షంలో కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రమాణం చేయనున్నారు. తుంటికి ఆపరేషన్ కావడంతో డాక్టర్ల సూచన మేరకు కేసీఆర్ గత కొంతకాలంగా విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇటీవల కర్ర సాయంతో నడవగలుగుతున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరినీ ఆహ్వానించారు. కెసిఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణం చేయనుండడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. గతేడాది నవంబర్ లో ఎన్నికలు జరిగి, డిసెంబర్ లో ఫలితాలు వెలువడ్డాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం దక్కించుకోలేకపోయింది. కాంగ్రెస్ విజయకేతనం ఎగరవేసింది. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గజ్వేల్, కామారెడ్డి నుంచి పోటీ చేశారు. గజ్వేల్‌లో గెలిచిన కేసీఆర్ ఇప్పటికీ వరకు ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయలేదు. కొద్ది రోజుల క్రితం ఫాంహౌస్ బాత్రూమ్‌లో కేసీఆర్ జారి పడ్డారు. దీంతో ఆయన తుంటి ఎముక విరిగింది. వెంటనే ఆస్పత్రిలో చేరారు. పరీక్షించిన వైద్యులు శస్త్రచికిత్స చేశారు. కొద్దిరోజులు ఆస్పత్రిలో చికిత్స పొంది ఆ తరువాత డిశ్చార్జ్ అయ్యారు. నందినగర్‌లోని నివాసానికి చేరుకున్నారు. అనారోగ్యం కారణంగా ఇప్పటి వరకు కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయలేదు. ఆయన ఎప్పుడు ప్రమాణస్వీకారం చేస్తారనే దానిపై ఆయన కుమారుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టత ఇచ్చారు. త్వరలోనే కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు. అందుకోసం మంచి ముహూర్తం చూసి తేదీ నిర్ణయిస్తారని వెల్లడించారు. ఈ క్రమంలో ప్రమాణస్వీకారానికి నేటి మధ్యాహ్నం ముహూర్తం ఖరారు చేశారు.

## నగర సీపీ సంచలన నిర్ణయం

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్,జనవరి31:** హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌ను ప్రక్షాళన చేస్తూ సీపీ ఆదేశాలు జారీ చేశారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్ సిబ్బంది మొత్తాన్ని మార్చేస్తూ సీపీ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ నుంచి హోంగార్డు వరకు మొత్తం 85 మంది సిబ్బందిని హైదరాబాద్ సీపీ బదిలీ చేశారు. భోదన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ వ్యవహారంతో పాటు కీలకమైన విషయాలు బయటకు పొక్కడంపై సీపీ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ ఎస్ఐ మొదలు.. హోంగార్డ్ వరకు సిబ్బందిని బదిలీ చేశారు. 85 మంది సిబ్బందిని ఒకేసారి బదిలీ చేయడం ఇదే మొదటిసారి. నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్ నుంచి కొత్తగా సిబ్బందిని పంజాగుట్టకు నియామకం జరిగింది. కీలకమైన విషయాలు బయటకి పొక్కడంపై ఆగ్రహంగా ఉన్న ప్రభుత్వం.. ప్రజా భవన్‌లోని ప్రభుత్వ సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేస్తున్నారని ఆరోపణలపై బదిలీ వేటు వేసినట్లు సమాచారం. మాజీ ప్రభుత్వ పెద్దలకు సమాచారం చేరవేస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో పంజాగుట్ట పోలీస్ స్టేషన్ సిబ్బంది మొత్తంపై బదిలీ వేటు పడింది. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌కు కొత్త సిబ్బందిని సీపీ కేటాయించారు. నగరంలోని వివిధ పోలీస్‌స్టేషన్ల నుంచి పంజాగుట్ట పీఎస్‌కు కొత్త సిబ్బంది నియమించారు. ఒకే పోలీస్‌స్టేషన్ నుంచి 85 మంది సిబ్బందిని బదిలీ చేయడం ఇదే మొదటి సారి. ఇప్పటికే 82 మందికి కొత్తగా పోస్టింగ్‌లు ఇచ్చారు.

## రక్షణ, అంతరిక్ష రంగంలో కొత్త ఆవిష్కరణలు

(మొదటిపేజీ తరువాయి..)

తన తొలి ప్రసంగం అని తెలిపారు. రక్షణ రంగం, అంతరిక్ష రంగంలో కొత్త ఆవిష్కరణలు జరిగాయన్నారు. నారీశక్తి వందన్ అధినీయం బిల్లును ఆమోదించుకు న్నామని, నారీ శక్తి వందన్ అధినీయం చట్టం ద్వారా చట్టసభల్లో మహిళలకు 33 శాతం స్థానాలు కేటాయించామని ఆమె చెప్పారు. ఆసియా క్రీడల్లో భారత్ తొలిసారిగా 107 పతకాలు గెలుచుకుందని, ఆసియా పారా క్రీడల్లో కూడా భారత్ 111 పతకాలు సాధించిందని ముర్ము ప్రశంసించారు. భారత్‌లో తొలిసారిగా నమోభారత్ రైలును ఆవిష్కరించామని, పేదరిక నిర్మూలనే ప్రధాన లక్ష్యంగా భారత్ ముందుకెళ్తోందని స్పష్టం చేశారు. దేశంలో కొత్త క్రిమినల్ చట్టాన్ని తీసుకొచ్చామని, ఏక భారత్ శ్రేష్ఠ్ భారత్ నినాదంతో ముందుకెళ్తున్నామని తెలిపారు. ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాంకింగ్ వ్యవస్థలో భారత్ ఒకటి అని, ఆత్మనిర్బర భారత్, మేకిన్ ఇండియా మన బలాలు అని, రూ.4 లక్షల కోట్లు వెచ్చించి దేశమంతా తాగునీటి వసతి కల్పిస్తున్నామని, ఉజ్వల కనెక్షన్లు పది కోట్లు దాటాయని వివరించారు. కరోనా సమయంలో 80 కోట్ల మందికి ఉచితంగా రేషన్ అందించామని ముర్ము గుర్తుచేశారు. ఏడు లక్షల ఆదాయం వరకు పన్ను లేకుండా చేశామన్నారు. సామాన్యులకు భారం పడకుండా పన్ను సంస్కరణలు చేపట్టామని స్పష్టం చేశారు.

## వేములవాడ చెరువు సుందరీకరణకు ప్రత్యేక నిధులు




(మొదటిపేజీ తరువాయి..)

చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మూడు నెలల్లోగా ఈ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్ ట్రాఫిక్‌పై బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో బుధవారం సీఎం సమీక్షించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ..వివిధ విభాగాల్లో పని చేస్తున్న హోంగార్డులను వెంటనే ట్రాఫిక్ విభాగానికి తిరిగి రప్పించాలి. వెంటనే ట్రాఫిక్ నియంత్రణ విధులకు వారి సేవలను వాడుకోవాలని సూచించారు. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే సమయాల్లో లా అండ్ ఆర్డర్ పోలీసులను గ్రేటర్ సిటీ ట్రాఫిక్ కంట్రోల్ విధులకు వినియోగించుకోవాలన్నారు. ఇప్పుడున్న ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల స్థాయిని అప్ గ్రేడ్ చేయాలి. సరిపడే సంఖ్యలో సిబ్బంది ఉండేలా స్టేషన్లను పునర్వ్యవస్థీకరించాలని ఆదేశించారు. రద్దీ ఎక్కువగా ఉండే జంక్షన్లలో ఎల్బీ నగర్ జంక్షన్ తరహాలో సబ్ వే, అండర్ పాస్, సర్ఫేస్ వే నిర్మాణాలు చేపట్టే అవకాశాలు పరిశీలించాలన్నారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో కేవలం ఆటోమేటిక్ సిగ్నల్ వ్యవస్థ మీద ఆధారపడకుండా ట్రాఫిక్ సిబ్బంది అక్కడ ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమీషనరేట్ల పోలీస్ అధికారులు, మున్సిపల్ జోనల్ కమీషనర్లు సమన్వయంతో ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా గ్రేటర్ సిటీలో ట్రాఫిక్ నియంత్రణ, నిర్వహణపై సమగ్ర ప్రణాళికను రూపొందించాలి. కన్సలెన్సీలకు బాధ్యతలు అప్పగించి ప్రత్యేకంగా అధ్యయనం చేయించాలని అధికారులను ఆదేశించారు.

# వికసిత భారతావనిని నిర్మించే లక్ష్యం

**నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ,జనవరి31:** వికసిత భారతావనిని నిర్మించే పనిలో గడిచిన పదేళ్లలో ఎన్నో మైలు రాళ్లు చేరుకున్నామని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా మన బలాలుగా మారాయని అన్నారు. తమ ప్రభుత్వం సంక్షేమాన్ని, అభివృద్ధిని సమపాళ్లలో చూస్తుందని.. దేశాభివృద్ధి కోసం కట్టుబడి ఉందని ఆమె అన్నారు. నూతన పార్లమెంటు భవనంలో తనది తొలి ప్రసంగమని చెప్పారు. భారత సంస్కృతి సభ్యత ఎంతో చైతన్యవంతమైనదని గుర్తు చేశారు. పార్లమెంటు సమావేశాల ప్రారంభం సందర్భంగా ఆమె ఉభయసభలను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా గత కొన్నేళ్లలో దేశం సాధించిన పలు విజయాలను రాష్ట్రపతి ప్రస్తావించారు. విజయాలకు సంబంధించి ప్రభుత్వం చూపిన చొరవను ఆమె ప్రశంసించారు. దేశంలో లక్షల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. నారీశక్తి వందన్ అధినీయం బిల్లును ఆమోదించడంతో చట్ట సభల్లోవారి ప్రాతినిధ్యం 33 శాతం పెరుగుతుంది. ఆసియా క్రీడల్లో తొలిసారి 107 పతకాలు, పారా క్రీడల్లో 111 పతకాలను భారత్ సాధించింది. తొలిసారి నమో భారత్ రైలును ఆవిష్కరించాం. అయోధ్యలో రామమందిర నిర్మాణానికి ఉన్న అన్ని ఆటంకాలు అధిగమించి.. ప్రపంచమే మెచ్చేలా రాములవారి ఆలయాన్ని నిర్మించడంతో ఎన్నో ఏళ్ల భారతీయుల కల సాకారమైంది. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం. తెలంగాణలో సమ్మక్క – సారక్క గిరిజన వర్సిటీకి శంకుస్థాపన చేశాం. దేశంలో 5జీ నెట్‌వర్క్ వేగంగా విస్తరిస్తోంది. అందుకు తగినట్లు టెక్నాలజీలో మార్పులు తీసుకొచ్చాం. రక్షణ, అంతరిక్ష రంగాల్లో కొత్త ఆవిష్కరణలు జరిగాయి. కొత్త క్రిమినల్ చట్టాలను ఆమోదించుకున్నాం. భగవాన్ బిర్సాముండా జన్మదిన్నాన్ని జన్ జాతీయ దివస్‌గా జరుపుకుంటున్నాం. చంద్రుడి దక్షిణ ధ్రువంపై దిగిన తొలి దేశంగా భారత్ చరిత్ర సృష్టించింది. సూర్యుడిపై ప్రయోగాల్లో భాగంగా ఆదిత్య ఎల్ – 1 మిషన్ విజయవంతం అయింది. జీ 20 సమావేశాలను విజయవంతంగా నిర్వహించాం’ అని ముర్ము తన ప్రసంగంలో ప్రస్తావించారు. ’దేశ అభివృద్ధి యువశక్తి, నారీ శక్తి, రైతులు, పేదలు అనే స్తంభాలపై ఆధారపడి ఉంది. ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్ స్ఫూర్తితో ముందుకెళ్తున్నాం. గ్రీన్ మొబిలిటీని ప్రోత్సహిస్తున్నాం. సౌర విద్యుదుత్పత్తిలో భారత్ ప్రపంచంలోనే 5వ స్థానంలో ఉంది. నా చిన్నప్పటి నుంచి గరీబీ హఠావో నినాదాలు వింటున్నా. ప్రస్తుతం దేశంలో పేదరికాన్ని పారద్రోలే కార్యక్రమం జరుగుతోంది. ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాంకింగ్ వ్యవస్థలో భారత్ ఒకటిగా ఉంది. రూ.4 లక్షల కోట్లు వెచ్చించి దేశమంతటా తాగునీటి వసతి కల్పిస్తున్నాం. 10 కోట్లకుపైగా ఉజ్వల కనెక్షన్లు, కరోనా సమయంలో 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందించాం. రూ.7 లక్షల ఆదాయం వరకు పన్ను లేకుండా చేశాం. సామాన్యులపై భారం పడకుండా ట్యాక్సుల్లో సంస్కరణలు తీసుకొచ్చాం. 2 కోట్లకుపైగా మహిళలు స్వయం సమృద్ధి సాధించారు. 4.10 కోట్ల మందికి ఇళ్లు నిర్మించి ఇచ్చాం. కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా 10 కోట్ల మంది రైతులకు పెట్టుబడి సాయమందిస్తున్నాం. కరోనా, యుద్ధాల ప్రభావం ధరల పెరుగుదలపై పడకుండా జాగ్రత్తపడ్డాం. రష్యా – ఉక్రెయిన్, ఇజ్రాయెల్ – పాలస్తీనా యుద్ధాల వేళ ద్రవ్యోల్బణాన్ని అదుపు చేశాం. పదేళ్లలో ఆదివాసీ గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాం. ఆయా ప్రాంతాలకు శుద్ధ జలాలు అందిస్తున్నాం. ట్రాన్స్‌జెండర్లకు సమాజంలో గౌరవస్థానం కల్పించాం’ అని రాష్ట్రపతి తన ప్రసంగంలో పేర్కొన్నారు. చైనాలోని హాంగ్‌జౌలో గతేడాది జరిగిన ఆసియా క్రీడల్లో భారత ఆటగాళ్లు సాధించిన విజయాలను ద్రౌపది ముర్ము గుర్తుచేశారు. 2018లో ఇండోనేషియాలోని జకార్తా, పాలెంబాంగ్‌లలో గెలిచిన 70 కంటే ఎక్కువగా భారత్ 107 పతకాలు సాధించిందని ఆమె ప్రశంసించారు. భారత ప్లేయర్లు సునాయాసంగా 100కి పైగా పతకాలను సాధించి చరిత్ర సృష్టించారని కొనియాడారు. 2018 ఆసియా క్రీడల్లో 8వ స్థానంలో నిలిచిన భారత్ గతేడాది క్రీడల్లో నాలుగవ స్థానంలో నిలిందని గుర్తుచేశారు. పతకాల పట్టికలో చైనా, జపాన్, దక్షిణ కొరియా తర్వాతి స్థానంలో ఇండియా నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు. గతేడాది భారత్ విజయాలతో నిండిందని, అనేక విజయాలు ఉన్నాయని ఆమె ప్రస్తావించారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించిందని ప్రస్తావించారు. చంద్రుడి దక్షిణ ధ్రువాన్ని చేరుకున్న మొట్టమొదటి దేశంగా నిలిచిందన్నారు. జీ20 సమ్మిట్‌ను భారత్ విజయవంతంగా నిర్వహించిందని చెప్పారు. ఆసియా గేమ్స్‌లో 100కు పైగా పతకాలు, అటల్ టన్నెల్ ప్రారంభంతో పాటు పలు విజయాలను ఆమె పేర్కొన్నారు.

# స్ట్రీట్‌ఫుడ్ వ్యాపారి కుమారికి సీఎం అండ

- ఆమె వ్యాపారానికి అడ్డంకులు వద్దని ఆదేశం
- అక్కడే వ్యాపారం నిర్వహించుకునేలా సూచన
- ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్న రేవంత్



**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్,జనవరి31:** చిరు వ్యాపారి కుమారి ఫుడ్ స్టాల్ స్థలాన్ని మార్చాలన్న అధికారుల నిర్ణయంపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఫుడ్ స్టాల్ స్థల మార్పు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు తెలంగాణ డీజీపీ, ఎంఏయూడీ అధికారులకు రేవంత్ ఆదేశాలు జారీ చేశారు. కుమారి మొన్నటివరకు వ్యాపారం చేసుకున్న స్థానంలోనే తన వ్యాపారాన్ని తిరిగి కొనసాగించుకోవచ్చని తెలిపారు. ప్రజా పాలనలో సామాన్యులకి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. త్వరలోనే ఆమె స్టాల్‌ను సందర్శిస్తామని సైతం రేవంత్ తెలిపారు. హైదరాబాద్ స్ట్రీట్ ఫుడ్ అనగానే ఇటీవలి కాలంలో కుమారి పేరు బాగా వినిపిస్తోంది. ఆమె కొన్నేళ్లుగా వ్యాపారం నిర్వహిస్తున్నప్పటికీ ఇటీవలి కాలంలో కొందరు యూట్యూబ్ ఛానల్స్ వాళ్లు బ్లాగ్స్ చేయడంతో ఆమె వీడియోలు బాగా వైరల్ అయిపోయాయి. దీంతో ఆమె ఓవర్ నైట్‌లో యూట్యూబ్ స్టార్ అయిపోయింది. మధ్యాహ్నం ఒంటి గంట అయితే కుమారి ఫుడ్ ట్రక్ వద్ద విపరీతమైన రద్దీ ఉంటోంది. తాజాగా ఆ ఏరియాలో ఆమె ఫుడ్ స్టాల్ కారణంగా విపరీతంగా ట్రాఫిక్ రద్దీ ఏర్పడింది. దీంతో ఆమె ఫుడ్ ట్రక్‌ను ట్రాఫిక్ పోలీసులు అడ్డుకున్నారు. ఆమె పోలీసులను ఫుడ్ వేస్ట్ అవుతుందని వేడుకోవడంతో వదిలేశారు. కాగా.. గత రాత్రి ఆ ఏరియాలో ఫుడ్ కోసం వేసి టెంట్లన్నింటినీ పోలీసులు తొలగించారు. ఫుడ్ స్టాల్ స్థలాన్ని మార్చాలని అధికారులు ఆదేశించారు. ఈ విషయాలన్నీ సీఎం రేవంత్ దృష్టికి వెళ్లడంతో ఆయన ఫుడ్ స్టాల్ స్థల మార్పిడి నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలంటూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇలా తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ అయిన కుమారి ఆంటీ హోటల్ రాజకీయంగా కూడా దుమారం రేపింది. కారణం ఏదైనా సరే ఆమె హోటల్‌ను పోలీసులు తీసేయడం వివాదమైంది. రేవంత్ ప్రభుత్వంపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. దీంతో సీఎం రేవంత్ రెడ్డి స్పందించాల్సి వచ్చింది. కుమారి అంటీ హోటల్ అక్కడే కొనసాగించాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ జాం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సామాన్యులకు రక్షణ ఉంటుందని... స్వయం ఉపాధితో బతికే వారికి అండగా ఉంటామన్నారు. కుమారి అంటీ హోటల్ నిర్వహించుకునే విధంగా ట్రాఫిక్ పోలీసులు అనుమతి ఇవ్వాలని డీజీపీని ఆదేశించారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి సీపీఆర్వో అయోధ్యరెడ్డి తన సోషల్ మీడియా అకౌంట్‌లో పోస్టు పెట్టారు. ఆవిడ విక్రయించే వంటకాలు రుచికరంగా ఉండటంతో కుర్రకారు అక్కడ తినేందుకు క్యూ కడతారు. వారు తమ వాహనాలను రోడ్డుపైనే పార్కు చేస్తుండటంతో రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు ఆటంకం కలుగుతోంది. దీంతో కుమారి ఆంటీపై పోలీసులు కేసు నమోదు చేశారు. రోడ్డుపై అమ్మడానికి వీల్లేదంటూ ట్రాఫిక్ పోలీసులు ఆమెను హెచ్చరించారు. దీంతో కుమారీ ఆంటీ తాను నమ్ముకున్న సోషల్ మీడియానే మరొకసారి ఆశ్రయించారు. తనకు న్యాయం చేయాలంటూ వీడియోలు పోస్ట్ చేశారు. మీడియా వల్లనే తనకు పేరొచ్చిందనీ, ఇప్పుడు కూడా మీడియానే తనకు సాయం చేయాలని ఆమె వేడుకున్నారు. చివరకు కుమారీ ఆంటీ విన్నపాలు ముఖ్యమంత్రి కార్యాలయానికి చేరాయి. కుమారీ ఆంటీ అంగడిని అక్కడినుంచి తొలగించనక్కరలేదని, అక్కడే ఆమె తన వ్యాపారం కొనసాగించుకోవచ్చుననీ స్పష్టం చేసింది.

## రాహుల్ యాత్రపై దుండగుడి దాడి

- రాయి దాడిలో కారు అద్దాలు ధ్వంసం
- సురక్షితంగా బయటపడ్డ రాహుల్
- బెంగాల్ మాల్దాలో ఘటన జరిగినట్లు వెల్లడి



**నేటి ఫోకస్ న్యూస్, కోల్‌కతా,జనవరి31:** పశ్చిమబెంగాలో లోని మాల్దాలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కారుపై దుండగులు రాళ్లతో దాడి చేశారు. దాడిలో కారు అద్దాలు ధ్వంసం అయ్యాయి. దీంతో అక్కడ ఉద్రిక్త నెలకొంది. అక్కడున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. దాడి నుంచి రాహుల్ గాంధీ సురక్షితంగా బయటపట్టారు. దాడి తర్వాత రాహుల్ కారు దిగి బస్సులో కూర్చున్నారు. మాల్దా జిల్లాలోని హరిశ్చంద్రపూర్ లో రాహుల్ ప్రయాణిస్తున్న కారుపై దాడి జరిగిందని బెంగాల్ కాంగ్రెస్ చీప్ అధీర్ రంజన్ చౌదరి తెలిపారు. ఇలాంటి దాడులు సరికాదన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర చేపట్టినప్పటి నుంచి నిత్యం ఆటంకాలు సృష్టిస్తున్నారు దుండగులు. ఇటీవల మణిపూర్ లో రాహుల్ యాత్రను అడ్డుకున్న సంగతి తెలిసిందే.. తాజా గా పశ్చిమ బెంగాల్లో రాహుల్ ను అడ్డుకోవడం కూడా రాజకీయ కుట్రలో భాగమేనని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో కొనసాగుతున్న భారత్ జోడో న్యాయ యాత్ర కాన్వాయ్‌పై బెంగాల్, బీహార్ సరిహద్దులో దాడి జరిగింది. బెంగాల్‌లోని మాల్దాలో ఈ ఘటన చోటుచేసుకోగా.. గుర్తుతెలియని వ్యక్తుల దాడిలో రాయి విసరడంతో కారు వెనుక అద్దాలు పగిలిపోయాయి. అయితే ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదు. ఈ విషయాన్ని పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ చీఫ్ అధిర్ రంజన్ చౌదరి వెల్లడించారు. ఘటన నేపథ్యంలో మాల్దాలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కాన్వాయ్‌ను కొందరు టార్గెట్ చేశారని అక్కడి నేతలు పేర్కొన్నారు. ఈ దాడి ఘటన వెనుక అధికార పార్టీకి సంబంధాలు ఉన్నాయని ఆరోపించారు. అయితే దీనికి సంబంధించి ఎలాంటి అధికారిక ధృవీకరణ రాలేదు. రాహుల్ ’న్యాయ యాత్ర’కు పదే పదే అడ్డంకులు జరుగుతున్న నేపథ్యంలో తగిన భద్రత కల్పించాలంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే లేఖ పంపారు. ఈ క్రమంలోనే మాల్దాలోకి ప్రవేశించిన తర్వాతే అయన భయాలు నిజమయ్యాయి. బెంగాల్–బీహార్ సరిహద్దుల్లో ఈ దాడికి పాల్పడింది ఎవరన్నదానిపై విచారణ జరపాలని కాంగ్రెస్ సీనియర్ నేత ప్రదీప్ భట్టాచార్య డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో రెండు రాష్ట్రాల్లో శాంతిభద్రతల పరిస్థితిపై ప్రశ్నలు తలెత్తుతున్నాయని అన్నారు. మరోవైపు తృణమూల్ ప్రభుత్వం ఈ యాత్రకు సహకరించడం లేదని కాంగ్రెస్ ఆరోపించింది. ముర్షిదాబాద్ జిల్లాలోకి అడుగుపెట్టిన తర్వాత రాహుల్ బస చేయాల్సిన స్టేడియానికి కూడా అనుమతి ఇవ్వలేదని కాంగ్రెస్ తెలిపింది. ఇది కుట్రలో భాగంగానే జరిగిందని ఆరోపించింది.

## కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాకనే పూర్తిస్థాయి బడ్జెట్



**నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ,జనవరి31:** కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పూర్తి స్థాయి బ్జడెట్ ను ప్రవేశపెడతామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతుండటం, ఇది ఎన్నికల సంవత్సరం కావడంతో ఈసారి మధ్యంతర బడ్జెట్ సమర్పణ ఉంటుంది. ఎన్నికల్లో గెలుపొంది అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్ ను సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1వ తేదీన తాత్కాలిక బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి రంగం సిద్ధమైంది. బడ్జెట్‌కు ముందు రోజు లోక్‌సభలో ప్రవేశపెట్టాల్సిన ఎకనామిక్ సర్వేను ఈసారి ఎన్నికల సంవత్సరం కావడంతో సభలో ప్రవేశపెట్టడం లేదు. బుధవారంనాడు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగం చేయడంతో బడ్జెట్ సమావేశాలు ప్రారంభ మయ్యాయి. తాత్కాలిక బడ్జెట్లో ప్రధానంగా మహిళా రైతులకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద ఇచ్చే నగదు సాయాన్ని కేంద్రం రెట్టింపు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. బడ్జెట్ సమావేశాల అనంతరం ఏ క్షణమైనా లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించే వీలుంది. బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అవుతున్న క్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ పార్లమెంట్ ముందు మీడియాతో మాట్లాడారు. పద్దు ఎలా ఉండబోతోందో వెల్లడించారు. భారత్ రోజురోజుకీ అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తోందని, ఈ మధ్యంతర బడ్జెట్ అందుకు తగ్గట్టుగానే ఉంటుందని తెలిపారు. ప్రజల ఆశీర్వాదాలతో ఈ ప్రయాణం ఇలాగే కొనసాగుతుందని స్పష్టం చేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక పూర్తి స్థాయిబడ్జెట్‌ని ప్రవేశపెట్టే సంప్రదాయాన్నీ తాము అనుసరిస్తామని వివరించారు. ’కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక పూర్తి స్థాయి బడ్జెట్‌ని ప్రవేశపెడతారు. మేమూ అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నాం. దేశానికి కొత్త దిశానిర్దేశర చేసే విధంగా ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఈ పద్దుని తయారు చేశారు. రోజురోజుకీ భారత్ అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తోందని బలంగా విశ్వసిస్తున్నాను. సమ్మిళిత అభివృద్ధి కనిపిస్తోంది. ప్రజల ఆశీర్వాదాలతో ఇది కచ్చితంగా కొనసాగుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇదే సమయంలో నారీశక్తి గురించి ప్రస్తావించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో సమావేశాలు ప్రారంభం కావడం..నిర్మలా సీతారామన్ బ్జడెట్ ప్రవేశపెట్టడం నారీశక్తికి గొప్ప ఉదాహరణ అని అన్నారు. ’తొలిసారి కొత్త పార్లమెంట్ బిల్డింగ్‌లో బ్జడెట్ సమావేశాలు జరుగుతున్నాయి. నారీశక్తికి ఈ సమావేశాలు అద్దం పట్టనున్నాయి. జనవరి 26వ తేదీన రిపబ్లిక్ డే పరేడ్‌లోనే ఇది కనిపించింది. నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా బ్జడెట్ ప్రవేశపెట్టడం నారీశక్తికి మరో సాక్ష్యమని అన్నారు. గత పార్లమెంట్ సమావేశాల్లో సభలో గందరగోళం సృష్టించిన ఎంపీలు ఓసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని సున్నితంగా హెచ్చరించారు. ప్రజాస్వామ్యాన్ని ముక్కలు చేయాలని చూస్తున్నారని మండి పడ్డారు. ’గత పార్లమెంట్ సమావేశాల్లో కొందరు ప్రతిపక్ష ఎంపీలు సభలో గందరగోళం సృష్టించారు. సభ సజావుగా సాగకుండా అడ్డుకున్నారు. అలాంటి వాళ్లంతా ఆత్మపరిశీలన చేసుకోవాలి. అలాంటి వాళ్లను ప్రజలు ఏ మాత్రం గుర్తు పెట్టుకోరు. ఈ సమావేశాలు సజావుగా సాగాలని కోరుకుంటున్నానని అన్నారు.

# సంపాదకీయం

## ప్రజాసమస్యలే ఎజెండా కావాలి !

పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. గురువారం అంటే ఫిబ్రవరి1న ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఈ ప్రభుత్వంలో చివరిది అంటే...మధ్యంతర బడ్జెట్ ప్రవేశ పెట్టబోతున్నారు. ఇదంతా షరా మామూలుగా జరిగే వ్యవహారమే. ఇందులో అద్భుతాలకు తావులేదు. కాబట్టి ప్రతిపక్షాలు గతానుభవాలను దృష్టి పెట్టుకుని పార్లమెంటులో వ్యూహాత్మకంగా నడచుకోవాలి. సమస్యలను ఎజెండాగా చేసుకుని ముందుకు సాగాలి. ఇవే చివరి సమావేశాలు కనుక..ఏయే అంశాలను చర్చించగలరో బిఎసిలో నిర్ణయిస్తారు. ఎన్నిరోజులు సమావేశాలు సాగుతాయో తెలుస్తుంది. అందువల్ల పార్లమెంట్ పరిధిలోనే చర్చించడం అన్న విద్యను విపక్షాలు అలవాటు చేసుకోవాలి. గందరగోళం సృష్టించడం, వాయిదాలు పడేలా చేయడం అన్నది అధికార పార్టీకే కలసివచ్చే అంశంగా చూడాలి. ఇకపోతే పదేళ్ల మోడీ పాలనలో ఏం అద్భుతాలు జరిగాయ న్నదే ఈ యేడు ప్రజలముందున్న ప్రధాన చర్చగా చూడాలి. ఇక దేశ రాజకీయాలను చూస్తే మోడీ తిరుగు లేని నేతగా ఎదిగారు. అటు దేశంలోనూ..ఇటు బిజెపిలోనూ ఆయనకు తిరుగులేదని నిరూపించుకున్నారు. కాంగ్రెస్‌తో జతకట్టి మోడీని ఢీకొంటామని సంచి భుజాన సంచీ వేసుకుని బయలుదేరిన నితీశ్ కుమార్ కూడా చాపచుట్టేశాడు. ఈ క్రమంలో ఇండియా కూటమిలో లుకలుకలు మొదలయ్యాయి. అధికార సాధనే లక్ష్యంగా రాజకీయ పక్షాలు ప్రాధాన్యమిస్తున్నాయని నితీశ్ కుమార్ నిరూపించారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో 'ఇండియా' కూటమికి చెందిన దాదాపు 150 ఎంపీలను బహిష్కరించిన తరవాత ఇప్పుడు జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో విపక్షాలు ప్రజా సమస్యల చర్చించడం ద్వారా తమ అస్తిత్వాన్ని కాపాడుకోవాలి. బరితెగించి గొడవ చేయడం ద్వారా సాధించేదేమీ లేదని గత సమావేశాల్లో నిరూపించు కున్నారు. ప్రజల పక్షాన సమస్యలను శాంతియుతంగా చర్చ చేయడం అలవాటు చేసుకుంటే మంచిది. అయోధ్యలో శ్రీరాముడికి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంతో దేశమంతా రామనామజపంతో పాటు మోడీ జపం మార్మోగింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సైతం సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజార్టీ సాధించి, మూడోసారి అధికారంలోకి ఎలా రావాలన్న విషయంపైనే కసరత్తు చేస్తున్నారు. అయోధ్యను బహిష్కరించడం ద్వారా విపక్షాలు ప్రజల్లో ఆదరణ కోల్పోయాయి. అయోధ్య అన్నది ప్రజల సెంటిమెంటుతో కూడుకున్న విషయం గా చూడాలి. అయోధ్యను బహిష్కరించడం ద్వారా మోడీ ప్రతిష్ట పెరిగిందే తప్ప తగ్గలేదు. దాదాపు ఐదు శతాబ్దాల సమస్యకు అదీ భారతీయుల సెంటిమెంటుతో ముడిపడివున్న సమస్యను చులకన చేయడం ద్వారా కాంగ్రెస్ తదితర పార్టీలో భారీతయుల దృష్టిలో చులకన అయ్యారు. దీనికితోడు వరుసగా చేస్తున్న వ్యాఖ్యలు, విమర్శలు కూడా ప్రజల్లో ఏహ్యభావాన్ని కలిగించాయి. రాముడి ప్రాణప్రతిష్ఠ మూలంగా ఏర్పడిన భావోద్వేగాలు అంతా ఇంతా కాదు. అయితే రాజకీయంగా దూసుకుపోతున్న మోడీ కేవలం సెంటిమెంటునే నమ్ముకోలేదు. ఎన్నికల్లో గెలవడం కోసం ఎత్తులు పై ఎత్తులు వేస్తూనే ఉన్నారు. ప్రతిపక్షాల ఐక్యతను దెబ్బగొట్టడంతో పాటు వాటిని కకావికలం చేయడంపైనే ప్రధాన దృష్టి సారించారు. గత కొద్ది రోజులుగా సంభవిస్తున్న పరిణామాలను బట్టి చూస్తే మోడీ వ్యూహం ఏమిటో అర్థమవుతుంది. గతంలో బిజెపి అనుసరించిన వ్యూహాలకు మోడీ, అమిత్ షాల గుప్పిట్లో ఉన్న బిజెపి అనుసరిస్తున్న వ్యూహాలకు తేడా గమనించాలి. వరుసగా మూడోసారి కూడా అధికారం లక్ష్యంగా వారి వ్యూహాలు ఉంటున్నాయి.

మూడు ఉత్తరాది రాష్టాల్లో బీజేపీ ఘన విజయం సాధించడం, రామమందిర ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంతో విపక్షాల్లో అయోమయం ఏర్పడింది. నితీశ్ కుమార్ వెనకడుగు వేయడానికి ఇదే ప్రధాన కారణంగా చెప్పుకోవాలి. బిహార్ నేత కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ప్రకటించడం, నితీశ్‌ను ఎన్డీఏలో చేర్చుకోవడం వ్యూహాత్మకంగా జరిగింది. ఉత్తరాది రాష్ట్రాల్లో విజయం తర్వాత మోదీ దూకుడుగా వ్యవహరించి పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ప్రతిపక్ష ఎంపీలందర్నీ గెంటేసి కీలకమైన బిల్లులను ఇష్టారాజ్యంగా ఆమోదించుకున్నారు. అయినా విపక్షాలు ఏమీ చేయలేకపోయారు. రాహుల్ పాదయాత్రతో ప్రజల్లో బాగా ఇమేజ్ సంపాదించానని సంతోషపడుతున్నారే తప్ప ప్రజల్లో ఉన్న సమస్యలపై చర్చించడం లేదు. తమ పదేళ్ల హయాంలో ఏమేం పనులు చేయలేక పోయామో.. మోడీ పాలనలో ఉన్న సమస్యలేమిటో నిజాయితీగా చర్చించడం లేదు. ఇకపోతే ఇండియా కూటమి నేతలు వివిధ అంశాలపై ప్రజలకు స్పష్టమైన నమ్మకాన్ని కలిగించలేకపోతున్నాయి. పార్లమెంట్ చివరి సమావేశాలు జరుగుతున్న సమయంలో విపక్షాలు ఐక్యతతో ప్రజల సమస్యలను ఏకరువు పెట్టగలగాలి. ప్రజలకు విశ్వాసం కలిగించగలగాలి. పార్లమెంటులో సమస్యలపై చర్చ చేయగలగాలి. సభను స్తంభింప చ ఏయడం అన్నది పాతపద్ధతి. సంయమనంతో పార్లమెంట్ పద్దతుల్లో చర్చలకు దిగాలి. సమస్య ఏదైనా చర్చ జరిగేలా వ్యూహాత్మకంగా అడుగులు వేయాలి. మోడీని లక్ష్యంగా విమర్శలు చేయకుండా మోడీ అనుసరిస్తున్న విధానాలను చర్చ జరిగే కార్యక్రమాలకు పదను పెట్టాలి. అప్పుడే కొంతయినా కదలిక వస్తుంది. కేవలం మోడీని, మతాన్ని తిట్టిపోస్తే ఇంకెంతోకాలం ఈ దేశ ప్రజలు విపక్షాలను నమ్మకపోవచ్చు. అలాగని మోడీని నిలువరించలేమని భావించి ముందుకు సాగడం కూడా కష్టమే. ప్రజాస్వామ్యంలో ప్రజలు కూడా విజ్ఞతను ప్రదర్శిస్తారు. వారి మనసులు గెల్చుకునే అద్భుతాలు చేయగలమన్న నమ్మకం కలిగించిన వారిని ఆదరిస్తారు.

## గద్దర్‌కు ఘన నివాళి



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** ప్రజా గాయకుడు దివంగత గద్దర్ 76వ జయంతిని టిజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జేఏసీ నాయకులు రాజారాం ప్రకాష్ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన గద్దర్ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే మేఘారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ కిచ్చారెడ్డి మాజీ జెడ్పిటిసి వెంకటయ్య యాదవ్ నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్ కౌన్సిలర్ బ్రహ్మం చారి నాయకులు ఖాదర్ పాష ఎం. దేవన్న నాయుడు చుక్క రాజు జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసా

- ఐదేళ్ల పదవీకాలం తృప్తినిచ్చింది
- హరిపిరాల సర్పంచ్ రావుల మమతారెడ్డి



**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 31:** గ్రామాభివృద్ధికి అంకిత భావంతో పనిచేశానని, ఐదేళ్ల పదవీకాలం తనకు తృప్తినిచ్చిందని హరిపిరాల సర్పంచ్ రావుల మమతారెడ్డి తెలిపారు. ఐదేళ్ల పదవీకాలం పూర్తి చేసుకున్న సర్పంచ్ రావుల మమతారెడ్డిని బుధవారం మండలంలోని హరిపిరాల గ్రామపంచాయతీ కార్యాలయంలో సత్కరించారు. వారితోపాటు ఇతర పాలకవర్గాన్ని సన్మానించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ ..... ప్రజల సహకారంతో రూ. కోట్ల నిధులు తెప్పించి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వం అందించిన నిధులతో పాటు సొంతంగా గ్రామ అభివృద్ధికి రూ.25 లక్షలు మేర వెచ్చించానని తెలిపారు. ఎస్సారెస్పీ కాలువ నుండి చెరువు వరకు కాలువ, కల్వర్టుల నిర్మాణంకై రూ.7.50 లక్షలు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గోడలకు రంగులు, విద్యుత్ కనెక్షన్ ఏర్పాటుకై రూ. 3 లక్షలు , హరిపిరాల నుంచి రావులపెల్లికి వెళ్లే రోడ్డు అభివృద్ధి నిమిత్తం రూ.3 లక్షలు , రూ.2 లక్షలతో సీసీ కెమెరాల ఏర్పాటు, ప్రాథమిక పాఠశాలలో మూత్రశాలల ఏర్పాటుకు రూ.1.35 లక్షలు, రూ. 1.20 లక్షలు వెచ్చించి బతుకమ్మ విగ్రహం ఏర్పాటు, శివాలయం అభివృద్ధికి రూ.1.50 లక్షలు, చీకటాయపాలెం రోడ్డులో మొరం పోయిస్తే రూ.1.50 లక్షలు, తొర్రూరులో 100 అడుగుల జాతీయ పతాకం ఏర్పాటుకు రూ. 50 వేలు, పలు పనుల నిమిత్తం సొంతంగా డబ్బులు వెచ్చించి అభివృద్ధి చేసినట్లు గుర్తు చేశారు. ప్రజలు, పాలకవర్గం సమిష్టి కృషి, అధికారుల సహకారం మూలంగానే పంచాయతీ అభివృద్ధి సాధించిందన్నారు. భయంకరమైన కరోనా కాలంలో ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్లు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి అందించినట్లు గుర్తు చేశారు. హరితహారం కింద వేలాది మొక్కలు పంపిణీ చేశామని పంచాయతీలో పచ్చదనం పరిశుభ్రత నిర్వహించామన్నారు. సిసి రోడ్లు, డ్రైనేజీలు,పార్క్, వైకుంఠధామం తదితర అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. పారిశుధ్య మెరుగుపరచామని ప్రజలకు సక్రమంగా మంచి నీటి సరఫరా అందించామని అన్నారు. ప్రజల ఆశీస్సులు ఆదరాభిమానాలు తనకు మెండుగా ఉన్నాయని, వచ్చే పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు సహకరిస్తే బరిలో ఉంటానని తెలిపారు. ఐదేళ్ల సర్పంచ్ పాలనలో హరిపిరాల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం పట్ల స్థానికులు సర్పంచ్ ను, పాలకవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వల్లపు గోపమ్మ, పంచాయతీ కార్యదర్శి దేవయ్య, ఉప సర్పంచ్ చెంచర్ల రాజు,బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కొండ వెంకన్న,వార్డు సభ్యులు ముత్తయ్య, తోట మురళి, ఐలోను, ఉప్పమ్మ, మౌనిక, జయమ్మ, స్థానికులు బిక్షపతి, బుర్రి మురళి, వీర సోములు, రాములు, ఎస్కే పాషా, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా విస్తృత కమిటీ సమావేశాలను విజయవంతం చేయండి



టీఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల శాఖ ఆధ్వర్యంలో

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాకి ముఖేష్, బోనకల్లు జనవరి 31:**

ఫిబ్రవరి 4వ తేదీన నేలకొండపల్లిలో జరిగే ఖమ్మం జిల్లా విస్తృత కమిటీ సమావేశాలను విజయవంతం చేయాలని కోరుతూ టీఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల శాఖ ఆధ్వర్యంలో కేజీబీవీ నందు ఆహ్వాన పోస్టర్ను బుధవారం నాడు ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల అధ్యక్షులు బి ప్రీతం మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు.రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ మరియు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల నాలుగో తేదీన జరిగే విస్తృత కమిటీ సమావేశంలో అనే కఅంశాలు చర్చించి భవిష్యత్తు పోరాట కార్యక్రమాలు రూపొందించ నున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి హాజరవుతున్నట్లు తెలియజేశారు.కావున బోనకల్ మండల ఉపాధ్యాయులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ రాష్ట్ర నాయకులు లివింగ్ స్టన్ ,మండల ఉపాధ్యక్షులు పి.గోపాలరావు కోశాధికారి కే .రమేష్ ఎంసీఆర్ చంద్రప్రసాద్ పి నరసింహారావు రాణి కవిత ,రత్నకుమారి శైలజ అన్న మనాయుడు, శివకృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యం

- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్ని రంగాలలో అభివృద్ధి సాధ్యమవుతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. బుధవారం ఖిల్లా ఘనపురం మండలంలోని గట్టుకాడి పల్లి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయ నూతన భవన ప్రారంభం, నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపం ప్రారంభోత్సవం చేశారు. అనంతరం రుక్కనపల్లి గ్రామంలో నర్సరీ, గ్రామపంచాయతీ కార్యాలయ నూతన భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 ఏళ్ల %దీ=ూ% పాలనలో గ్రామాలలో అభివృద్ధి పూర్తిగా కుంటుబడిందని నేడు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూతుందని ఆయన తెలిపారు.కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణ నాయక్, మాజీ ఎంపీపీ క్యామ వెంకటయ్య, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షులు వెంకట్రావు, మాజీ జెడ్పిటిసి సభ్యులు సోలిపురం రవీందర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి సిఐగా నాగభూషణరావు



**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):** నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సాధారణ బదిలీల్లో భాగంగా వనపర్తి సిఐగా నాగభూషణరావు బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన సీఐ ఉమామహేశ్వర రావు బదిలీ కాగా దేవరకొండ నుంచి వనపర్తికి నాగభూషణరావు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు.

## నాచారంలో డ్రైనేజీ పనులను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్,ఉప్పల్:** నాచారం డివిజన్ పరిధిలో వి ఎస్ టి కాలనీలో సుమారుగా 10 లక్షల వ్యయంతో స్థానిక కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ శాంతి సాయిజన్ శేఖర్ తో కలిసి డ్రైనేజీ పనులను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ అధ్యక్షుడు మేకల ముత్యం రెడ్డి బిఆర్ఎస్ నాయకులు మల్లికార్జున్ గౌడ్ బీసీ సెల్ అధ్యక్షుడు విఠల్ యాదవ్ అశ్వద్ధామ రెడ్డి మల్లేష్ యాదవ్ మహిళ అధ్యక్షురాలు ప్రీతి రెడ్డి నాయకులు బుచ్చన్న గౌడ్ భూపాల్ రెడ్డి రామకృష్ణ యాదగిరి రాజబాబు రామ్ చందర్ సుగుణాకర్ రామకృష్ణ సాయిబాబా రాజిరెడ్డి సంతోష్ రెడ్డి రాజగోపాల్ సుందరయ్య మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.



## ఉద్యోగాల కల్పన కాంగ్రెస్‌తోనే సాధ్యం

- ఉద్యోగ నియామక పత్రాలు అందుకునే స్టాఫ్ నర్స్‌లకు అభినందనలు
- హైదరాబాద్‌కు వెళ్లే స్టాఫ్ నర్స్‌లకు బస్సు సౌకర్యం కల్పించి జెండా ఊపి సాగనంపిన ఎమ్మెల్యే మెగా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** వనపర్తి జిల్లాకు చెందిన 99 మంది స్టాఫ్ నర్స్ ఉద్యోగాలు పొందిన మహిళలను ఎమ్మెల్యే మెగా రెడ్డి అభినందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా నియామక పత్రాలు అందుకునే స్టాఫ్ నర్స్ లకు బుధవారం పాలిటెక్నిక్ కళాశాల నుంచి రెండు బస్సులను ఏర్పాటు చేసి వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కలిసి జండా ఊపి సాగనంపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ పరిధిలో 99 మంది స్టాఫ్ నర్సులుగా ఉద్యోగాలు పొందారని గత %దీ=ూ% పదేళ్ల పాలనలో ఏ ఒక్కరికి ఉద్యోగం రాలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉద్యోగాల కల్పన మొదలైందని అందుకు నిదర్శనం ఈ స్టాఫ్ నర్స్ ల నియామకమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయచంద్ర మోహన్, డాక్టర్ సాయినాథ్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాసులు, కౌన్సిలర్లు జయసుధ మధు గౌడ్, బ్రహ్మం చారి, లక్ష్మీ రవి యాదవ్, మాజీ జెడ్పిటిసి వెంకటయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 29లోగా రేషన్‌కార్డులు ఈ కేవైసీ చేయించండి

- తొర్రూర్ తహసిల్దార్ బి. వినోద్ కుమార్



**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 31:** లబ్ధిదారులందరూ ఫిబ్రవరి 29 లోగా రేషన్ కార్డులు ఈ కేవైసీ చేయించుకోవాలని తొర్రూరు తహసిల్దార్ బి. వినోద్ కుమార్ అన్నారు. తహసిల్దార్ బి వినోద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఈ కేవైసీ పూర్తి చేసుకుని రేషన్ కార్డు లబ్ధిదారులందరూ ఫిబ్రవరి 29 లోగా చేయించుకోవాలని... ప్రతి రేషన్ షాప్ డీలర్ వద్ద ఈ కేవైసీ చేయించుకునేలా తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని ప్రతి ఆహార భద్రత కార్డు (రేషన్ కార్డు) లబ్ధిదారుడు ఈ కేవైసీ చేయించుకొని ప్రభుత్వానికి సహకరించాలని అన్నారు.

## తొర్రూరు పట్టణాభివృద్ధికి కృషి చేస్తాం






- మున్సిపల్ కమిషనర్ సరస్వతి

**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్) జనవరి 31:** పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని మున్సిపల్ కమిషనర్ సరస్వతి చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డితో కలిసి బుధవారం 1.2.3.4 వార్డులలో ఆయా వార్డ్ లకు సంబంధించిన కౌన్సిలర్ల తో వారి యొక్క వార్డులలో పారిశుద్ధ్య పనుల నిర్వహణ మంచినీటి సమస్య పై వార్డులలో తిరుగుతూ వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య పనులపై జవాన్లకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎండాకాలం ని దృష్టిలో పెట్టుకొని మంచినీటి సమస్య తలెత్తకుండాచూస్తా మన్నారు. ఒకటో వార్డ్ యందు సిసి రోడ్స్ వేయాల్సిన రోడ్లను గురించి చూడడం రెండోవార్డ్ యందు అరుణోదయ కాలనీ లో డ్యామేజ్ అయిన పైప్లైన్ పనులను అలాగే మూడు నాలుగు వార్డ్ ల యందు శానిటేషన్ పనులను పరివేక్షించారు ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని. దోమల నివారణకు ప్రతి వార్డ్ యందు ఫాగ్గింగ్ చేయించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్ట స్వామి. కౌన్సిలర్లు భూసాని రాము. తునమ్ రోజా. సంగీత రవి. పేర్ల యమునా జంపా. సునీత జై సింగ్.హెల్త్ అసిస్టెంట్ రాజు. వార్డ్ ఆఫీసర్లు కిరణ్ . కనకరాజు.జవాన్లు వెంకన్న. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు...

# జైహనుమాన్‌పై అప్పుడే అంచనాలు




సంక్రాంతి పర్వదినాన గుంటూరుకారం,నా సామిరంగ,సైంథవ్ వంటి మూడు పెద్ద చిత్రాలతో పోటీ పడుతూ థియేటర్లలోకి వచ్చిన హనుమాన్ ప్రపంచవ్యాప్తంగా ఎంతటి సంచలనం సృష్టించిందో, ఇంకా సృష్టిస్తుందో అందరికీ తెలిసిందే. చిన్న చిత్రంగా వచ్చిన హనుమాన్ సినిమా అంచనాలకు మించి బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలవడంతో దీనికి సీక్వెల్‌గా రానున్న జై హనుమాన్ పై ఓ రేంజ్ లో అంచనాలు పెరిగాయి. ఈ క్రమంలో ఈ సినిమాపై రోజుకో రకమైన వార్తలు వస్తు సినిమాపై విపరీతమైన క్యూరియాసిటీని పెంచుతున్నాయి. ముఖ్యంగా 'రాముడికి హనుమంతుడిచ్చిన మాట ఏమిటి?' అన్న ఆసక్తికర సాయింట్ తో 'జై హనుమాన్'పై ఆసక్తి పెంచేసిన ప్రశాంత్ వర్మ.. ఆ సినిమాకు సంబంధించి ఒక్కో అంశం ఓ రేంజ్‌లో ప్లాన్ చేస్తూ అంచనాలు ఆకాశానికి పెంచేస్తున్నారు.దీంతో జై హనుమాన్ సినిమాలో హనుమంతుడిగా, శ్రీరాముడిగా ఎవరెవరు నటిస్తారో అంటూ, ఫలానా వారు నటిస్తున్నారంటూ సోషల్ మీడియాలో వార్తలు విపరీతంగా చక్కర్లు కొడుతున్నాయి. బాలీవుడ్ నటులు ఈ పాత్రల్లో నటిస్తున్నారంటూ కూడా నెట్టింట వార్తలు వైరల్ అవుతున్నాయి. ఓ పెద్ద స్టార్ హీరోనే జై హనుమాన్ చిత్రంలో ప్రధాన పాత్రలో నటిస్తారని చెబుతూ వస్తున్న ప్రశాంత్ వర్మ.. తాజాగా ఓ మీడియా ఇంటర్వ్యూలో తన మనసులోని మాటను బయటపెట్టగా అది సోషల్ మీడియాను షేక్ చేస్తున్నది. ప్రశాంత్ వర్మ ఓ మీడియాతో మాట్లాడుతూ రాముడిగా మహేశ్ బాబు, ఆంజనేయుడిగా చిరంజీవిని నటింపజేయాలని ఉందంటూ చెప్పడంతో ఇప్పుడు ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో బాగా వైరల్ అవుతోంది. మనుమాన్ చిత్రాన్ని మించి ఈ జై హనుమాన్ ఉంటుందని ఈ సినిమా స్కేల్ పెద్దది కావడంతో చెప్పాల్సిన విషయాలు చాలానే ఉన్నాయని అందుకే చూడగానే భక్తి భావం కలిగించే సామర్థ్యం ఉన్న అగ్ర నటుడి కోసం చూస్తున్నానని, పలువురు బాలీవుడ్ నటులు హనుమాన్ పాత్ర కోపం ఆసక్తి చూపారని, అయితే, ఆన్ స్క్రీన్‌తో పాటు, ఆఫ్ స్క్రీన్‌లోనూ వారి ఇమేజ్ సరిపోవాలని తెలిపారు. ఆ జాబితాలో చిరంజీవి గారు కూడా ఉండొచ్చుని..అన్నీ కుదిరితే చిరంజీవి గారే ఆ పాత్ర చేసే అవకాశం ఉండొచ్చని ఆయన స్పష్టం చేశారు. క్రమంలో ఇప్పటికే సోషల్ మీడియాలో చిరంజీవిని హనుమంతుడిగా, మహేశ్ బాబుని రాముడిగా ఊహిస్తూ రూపొందించిన చాలా ఫొటోలను, వీడియోలను, ఎడిట్స్ చాలా చూశామని, మేము కూడా వారి ఫొటోలను కొన్ని రూపాల్లో రీక్రియేట్ చేసి చూశామని మాకు మంచిగా అనిపించిందని తెలిపారు. ఇప్పటికే ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు ప్రారంభించామని, స్క్రిప్ట్ కూడా రెడీ అయిందని జనవరి 22న అయోధ్య రామ మందిర ప్రారంభం రోజున షూటింగ్ లాంఛనంగా మొదలు పెట్టామని తెలిపారు. మహిళా ప్రాధాన్యం ఉన్న మూవీలో సమంత చేస్తారని వస్తున్న వార్తల్లో నిజం లేదని తెలిపారు. ఇదిలాఉండగా రాముడిగా మహేష్ బాబు, ఆంజనేయుడిగా చిరంజీవి అనే కాన్సెప్ట్ వినడానికి, మనం ఊహించుకోవడానికి అద్భుతంగా ఉన్నా అది తెర మీద ఎలా ఉంటుందో అంటూ నెటిజన్లు మిశ్రమంగా స్పందిస్తున్నారు.



## రొమాంటిక్ కామెడీ సిరీస్‌గా మిస్ పర్ఫెక్ట్

బిగ్ బాస్ ఫేమ్ అభిజీత్ నటించిన వెబ్ సిరీస్ 'మిస్ పర్ఫెక్ట్' వెబ్ సిరీస్ లో లావణ్య త్రిపాఠీ హీరోయిన్ గా నటించింది. అభిజ్ఞ ఉతలూరు మరో కీ రోల్ చేసింది. 'మిస్ పర్ఫెక్ట్' వెబ్ సిరీస్ ను అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ పై సుప్రియ యార్లగడ్డ నిర్మించారు. విశ్వక్ ఖండేరావ్ దర్శకత్వం వహించారు. ఫిబ్రవరి 2వ తేదీ నుంచి డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో 'మిస్ పర్ఫెక్ట్' స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. 'మిస్ పర్ఫెక్ట్' వెబ్ సిరీస్ లో నేను రోహిత్ అనే క్యారెక్టర్‌లో అభిజిత్ నటిస్తున్నాడు. చాలా లేజీ పర్సన్ గా కనిపిస్తా. జీవితంలో ఎలాంటి లక్ష్యమంటూ ఉండదు. ఏదో డబ్బు కోసం ఉద్యోగం చేస్తుంటాడు గానీ అదీ సీరియస్ గా తీసుకోడు. రోహిత్ కు ఇష్టమైన విషయం ఒక్కటే వంట చేయడం. అది మాత్రం శ్రద్ధగా చేస్తుంటాడు. నా రియల్ లైఫ్ లో రోహిత్ లాంటి క్యారెక్టర్స్ ను చాలామందిని చూశాను. నా ఫ్రెండ్స్ కూడా అలాంటి వాళ్లు ఉన్నారు. ఉద్యోగంలో ఇష్టంతో ఉండలేక, బయటకు వచ్చి బిజినెస్ తో రిస్క్ చేయలేక ఆ సంఘర్షణలో ఉండిపోతారు. ఎవరైనా ఉద్యోగం కాదని వేరే పనిచేయాలనుకుంటే అది 30-35 ఇయర్స్ లోనే చేయాలి. 40 దాటిన తర్వాత మీరు రిస్క్ చేయాలన్నా చేయలేరు. అప్పుడు ఇంకా బాధ్యతలు పెరిగిపోతాయి. 'మిస్ పర్ఫెక్ట్' అనేది రొమాంటిక్ కామెడీ సిరీస్. ఏదైనా కథ విన్నప్పుడు నేను చేయగలనా, నాకు సెట్ అవుతుందా అనేది ఆలోచిస్తా. మనకు నచ్చనివి చేసి రిలీజ్ చేయడం ఈజీ. కానీ ఆడియెన్స్ కు నచ్చదు. వాళ్లు ఏదో చేసేస్తే చూసే ట్రెండ్ ఇప్పుడు లేదు. మనకు సెట్ అయ్యే మూవీ, క్యారెక్టర్ చేస్తేనే ఆదరిస్తున్నారు. బయటి వాళ్లకు నేను బాగా సెలెక్టివ్ అనుకున్నా సరే వచ్చిన అవకాశాలన్నీ ఒప్పుకోవడం లేదు. ఫిలింమేకర్స్ గా, యాక్టర్స్ గా మేము ముందు ఆ కథను పూర్తిగా నమ్మాలి. కన్విక్షన్ తో రూపొందించాలి. బ్యాడ్ కంటెంట్ ను ఆడియెన్స్ ఇష్టపడే పరిస్థితి ఇప్పుడు ఏమాత్రం లేదు. ఈ వెబ్ సిరీస్ మంచి రోమ్ కామ్, అయితే ఇందులో ఫన్ ఎలిమెంట్స్ ఉంటాయి. ఒక అపార్ట్ మెంట్ లో కొన్ని క్యారెక్టర్స్ మధ్య జరుగుతుంది. క్యారెక్టర్స్ మధ్య నవ్వించే డైలాగ్స్ ఉంటాయి. ప్లెజంట్ గా ఎంటర్ టైనింగ్ గా ఎపిసోడ్స్ వెళ్తుంటాయి. లావణ్య త్రిపాఠీ నటన అంటే నాకు ఇష్టం. తను మంచి కోస్టార్. ఆమెతో కలిసి వర్క్ చేయడం హ్యాపీగా ఉండేది. మా మధ్య చాలా ఫన్నీ సీన్స్ ఉంటాయి. ఈ సీన్స్ చేసే క్రమంలో మేము మంచి ఫ్రెండ్స్ అయ్యాం. నేను, తను దాదాపు ఒకే టైమ్ లో కెరీర్ స్టార్ట్ చేశాం. అయితే లావణ్య నాకంటే ఎక్కువ సినిమాల్లో నటించింది. నేను ఈ సిరీస్ చేయడం మా ఇంట్లో వాళ్లకు కూడా హ్యాపీనెస్ ఇచ్చింది. లావణ్య యాక్టింగ్ ను మా ఫ్యామిలీ మెంబర్స్ కూడా ఇష్టపడతారని అన్నాడు.

## ఖుదా-గవా కోసం
# నానా తంటాలు
### బిగి బితో నటించడానికి ఒప్పుకోని శ్రీదేవి

బాలీవుడ్ బిగ్ బి అమితాబ్ బచ్చన్‌తో కలిసి పనిచేయడానికి హీరోయిన్స్ అంతా ఆసక్తి చూపించేవారు. కానీ ఒకానొక సందర్భంలో శ్రీదేవి మాత్రం అమితాబ్‌తో నటించడానికి ఇష్టపడలేదట. ఆ సమయంలో శ్రీదేవిని ఒప్పించడానికి అమితాబ్ చేసిన పని గురించి ఇప్పటికీ బాలీవుడ్ ప్రేక్షకులు మాట్లాడుకుంటారు. అమితాబ్ బచ్చన్, శ్రీదేవి కాంబినేషన్‌లో తెరకెక్కిన చిత్రమే 'ఖుదా గవా'. ఇద్దరి కెరీర్‌లో ఇదొక బ్లాక్‌బస్టర్ చిత్రంగా నిలిచింది. 'ఖుదా గవా' కంటే ముందు కూడా శ్రీదేవి, అమితాబ్‌లకు హిట్లు ఉన్నాయి. వీరిద్దరూ ఆ సమయంలో తమ కెరీర్‌లోని పీక్ స్టేజ్‌లో ఉన్నారు. కానీ 'ఖుదా గవా'లో నటించడానికి ముందుగా శ్రీదేవి అంగీకరించలేదట. శ్రీదేవి సినీ కెరీర్ గురించి, తన పర్సనల్ లైఫ్ గురించి సత్యర్థ్ నాయక్ అనే రైటర్ ఒక పుస్తకాన్ని రాశారు. అదే 'శ్రీదేవి - ది ఎటర్నల్ స్క్రీన్ గాడెస్'. ఈ పుస్తకంలో 'ఖుదా గవా' సినిమా సమయంలో జరిగిన ఆసక్తికర విషయాన్ని కొరియోగ్రాఫర్ సరోజ్ ఖాన్ రివీల్ చేసిన విషయాన్ని రాశారు. తనతో సినిమాలో నటించడానికి శ్రీదేవి సిద్ధంగా లేనందుకు తనను ఒప్పించడం కోసం ఒక ట్రక్ నిండా పువ్వులను పంపించారట అమితాబ్ బచ్చన్. ఆ ట్రక్‌పై 'శ్రీదేవిని పువ్వులతో పూజిస్తున్నాను' అని రాశారట. ఇది చూసి సెట్‌లో ఉన్నవారంతా ఆశ్చర్యపోయారని సరోజ్ ఖాన్ గుర్తుచేసుకున్నారు. అప్పటికీ కూడా అమితాబ్‌తో కలిసి పనిచేయడానికి శ్రీదేవి ఒప్పుకోలేదట. 'ఖుదా గవా'లో తన పాత్రకు అంతగా ప్రాధాన్యత లేదని శ్రీదేవి ఫీల్ అయ్యారట. తర్వాత అమితాబ్ బచ్చన్‌తో నటించడానికి శ్రీదేవి ఒక కండీషన్ పెట్టారట. తన భార్య లేదా కూతురి పాత్ర అయితేనే అమితాబ్‌తో స్క్రీన్ షేర్ చేసుకుంటానని శ్రీదేవి చెప్పారట. అలా 'ఖుదా గవా' సినిమా చుట్టూ ఎన్నో ఆసక్తికర కథనాలు ఉన్నట్టు సత్యర్థ్ నాయక్.. తన పుస్తకంలో చెప్పుకొచ్చారు. 1992లో ఈ సినిమా షూటింగ్ అఫ్ఘానిస్తాన్‌లో జరిగింది. అప్పట్లో ఆ దేశానికి ప్రెసిడెంట్‌గా ఉన్న మహమ్మద్ నజీబుల్లా.. 18 రోజులు షూటింగ్‌కు సెక్యూరిటీని ఏర్పాటు చేశారు. బచ్చన్ ఫ్యామిలీకి ఈ సెక్యూరిటీ చాలా అవసరమని ఆయన భావించారట. అన్ని ఇబ్బందుల మధ్య షూటింగ్ జరుపుకొని, 1992లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'ఖుదా గవా' బ్లాక్‌బస్టర్ హిట్ అయ్యింది. దీంతో శ్రీదేవి, అమితాబ్ బచ్చన్ జంటకు కూడా మంచి మార్కులు పడ్డాయి. అందుకే వీరిద్దరిని కలిసి క్యాస్ట్ చేయడం కోసం మేకర్స్ క్యూ కట్టారు. కానీ అందులో కొన్ని సినిమాలకు మాత్రమే శ్రీదేవి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం.



# ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'భక్షక్'

బాలీవుడ్ నటి భూమి పెడ్నేకర్ మరోసారి ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతుంది. అయితే ఈసారి థియేటర్‌లో కాదు నేరుగా ఓటీటీలో. భూమి ప్రధానపాత్రలో నటిస్తున్న తాజా ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'భక్షక్' ఈ సినిమాకు పులకిత్ దర్శకత్వం వహిస్తుండగా.. బాలీవుడ్ బాద్‌షా సొంత బ్యానర్ రెడ్ చిల్లీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై షారుక్‌ఖాన్, గౌరీఖాన్‌లు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. ఈ చిత్రం ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఫిబ్రవరి 9 నుంచి ప్రీమియర్ కానుంది. ఇక విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో మేకర్స్ ప్రమోషన్స్ వేగం పెంచారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్ విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇక ఈ ట్రైలర్‌ను గమనిస్తే.. వసతి గృహాల్లో ఉండే అనాథ అమ్మాయిలు అత్యాచారానికి గురవుతుండగా.. ఈ మాఫియాను అక్కడున్న ఒక లోకల్ రౌడీ నడిపిస్తుంటాడు. అయితే ఈ మాఫియాను బయటపెట్టే ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ వైశాలి (భూమి) పాత్రలో ఇందులో కనిపించనుంది. ఇక బాలికలు, మహిళలపై జరుగుతున్న నేరాలను వైశాలి ఎలా గుర్తించింది? ఆధారాలతో సహా వాటిని ఎలా బయటపెట్టింది. ఈ క్రమంలో ఆమెకు ఎదురైన సవాళ్లు ఏంటి? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. పుల్కిత్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో సంజయ్ మిశ్రా, ఆదిత్య శ్రీవాస్తవ, సాయి తమ్‌హంకర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.



# శ్రీవారిని దర్శించుకున్న ధనుష్



కలియుగ దైవం తిరుమల శ్రీవారిని ప్రముఖ కోలీవుడ్ నటుడు ధనుష్ దర్శించుకున్నారు. వీఐపీ నైవేద్య విరామ సమయంలో ధనుష్ స్వామివారి సేవలో పాల్గొన్నారు. టీటీడీ ఆలయ అధికారులు ధనుష్‌కు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఇక ధనుష్ నటించిన తాజా చిత్రం కెప్టెన్ మిల్లర్. ఈ సినిమా సంక్రాంతి కానుకగా తమిళంలో విడుదలై మంచి విజయం అందుకుంది. ఇక తెలుగులో రిపబ్లిక్ డే కానుకగా ఈ సినిమా విడుదల కాగా ఇక్కడ కూడా పాజిటివ్ టాక్‌తో మంచి వసూళ్లు రాబడుతుంది.